ప్రజాశక్తి

మంగళవారం 26 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అంగన్వాడీలపై

కర్కశత్వం

- విచక్షణా రహితంగా అరెస్టులు
- ఎఆర్ గ్రౌండ్, కళ్యాణ మండపాలు, స్టేషన్లలో నిర్బంధం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ ధర్నా చౌక్‌లో శాంతియుతంగా ధర్నా చేయడానికి వస్తున్న అంగన్వాడీలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. రైల్వేస్టేషన్, బస్టాండు, కనకదుర్గ నగర్ ప్రాంతాల్లో సోమవారం ఉదయం నుండే అరెస్టుల పర్వం ప్రారంభమైంది. విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద వందలాదిమంది అంగన్వాడీ కార్యకర్తలను, కార్మిక నేతలను పాశవికంగా అరెస్టు చేశారు. మహిళలనే విచక్షణ కూడా లేకుండా పోలీసులు అమానుషంగా వ్యవహరించారు. రోడ్డునపోయే ప్రజలను కూడా బస్‌స్టేషన్‌లు, రైల్వే స్టేషన్లలో తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. నగరంలో సుమారు 3 వేల మందిని అరెస్టు చేసి నగరంలోని నగరంలోని ఎఆర్ గ్రౌండ్‌కు, వివిధ కళ్యాణ మండపాలకు, నగరంతోపాటు రూరల్‌లోని పలు పోలీసుస్టేషన్లకు తరలించారు. నగరంలోని ఎఆర్ గ్రౌండ్స్‌కు సుమారు 1500 మందిని, గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపంలో 150 మందిని, సింగ్‌నగర్ వడ్డెర కళ్యాణమండపంలో 100 మందిని, శ్రీ శ్రీ గంగానమ్మ దేవస్థాన కళ్యాణమండపంలో 147 మందిని, కండ్రిక లగడపాటి రాజగోపాల్ కళ్యాణ మండపంలో మరో 100 మందిని, నక్షత్ర కన్వెన్షన్లో 100 మందిని, ఆటోనగర్ టెక్నీషియన్ అసోసియేషన్ హాల్లో 50 మందిని నిర్బంధించారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు 140 మందిని, భవానీపురం స్టేషన్‌కు 60 మందిని, టూటౌన్ పోలీసుస్టేషన్‌కు 20 మందిని, మరో 80 మందిని వివిధ పోలీసుస్టేషన్లకు తరలించారు. అరెస్టయిన వారిలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ తదితరులు ఉన్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ, మైలవరం, పెనుగంచిప్రోలు, కంచికచర్ల, జగ్గయ్యపేట, తిరువూరు, చందర్లపాడు, కృష్ణాజిల్లా గన్నవరం తదితర ప్రాంతాల్లో అంగన్వాడీలను అదుపులోకి తీసుకుని ఆయా పోలీసుస్టేషన్లకు తరలించారు.

విజయవాడలో అంగన్వాడీలను అరెస్టు చేస్తున్న పోలీసులు

విజయవాడలో పోలీసుస్టేషన్లోనే నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మహిళా నేతల పట్ల పోలీసుల అమానుషం

అంగన్‌వాడీ మహిళా నేతల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజతోపాటు ఎల్.రాణి, మధ్యాహ్న భోజన కార్మికురాలు కుమారిలను సుమారు 36 గంటలపాటు పోలీసుల అదుపులోనే ఉంచుకున్నారు. వారికి కనీస వసతి కూడా కల్పించలేదు. పోలీసుల నిబంధనల ప్రకారమే అరెస్టు చేసిన వారిని 24 గంటలు మాత్రమే పోలీసుల అదుపులో ఉంచాలి. ఆదివారం రాత్రి అరెస్టు చేసిన వీరిని ముందుకు గవర్నర్‌పేట పోలీస్టేషన్‌కు, ఆ తర్వాత దిశా పోలీస్టేషన్ (పోలీసుకంట్రోల్ రూమ్)కు తరలించారు. వీరికి సరైన భోజన సదుపాయం, మంచినీటి సదుపాయం కూడా కల్పించలేదు. దుమ్మూ, ధూళిలోనే రాత్రంతా వారిని కుర్చీలకే పరిమితం చేశారు. నిద్రించడానికి కనీస వసతి కల్పించలేదు. సుమారు 36 గంటలపాటు తమ అదుపులో ఉంచుకున్న పోలీసులు సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో విడుదల చేశారు.

పోలీసుల వైఖరిని ఖండించిన సిపిఎం, సిఐటియు నేతలు

అంగన్వాడీ నేతలపై పోలీసుల అమానుష చర్యలను సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పోలీసులు ఇటువంటి వైఖరిని మార్చుకోకుంటే ప్రజలు నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు.

(పూర్తి వివరాలు, చిత్రాలు లోపలి పేజీల్లో)

జిపిఎస్‌కు వ్యతిరేకంగా

ఉపాధ్యాయుల నిరసన

పలువురు అరెస్టు, స్టేషన్లకు తరలింపు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ అర్బన్ : సిపిఎస్ ఉద్యోగులకు నష్టం చేసే గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్నీ రద్దు చేసి ఒపిఎస్‌ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మచిలీపట్నంలో ఉపాధ్యాయులు చేపట్టిన నిరసన కార్యక్రమం పోలీసుల వైఖరితో ఉద్రిక్తతకు దారితీసింది. ఫ్యాప్టో, ఫోర్టో ఆధ్వర్యంలో 'చలో కలెక్టరేట్'లో భాగంగా మచిలీపట్నం చేరుకున్న ఉపాధ్యాయులను పోలీసులు అడ్డుకున్నారు. వారిని నిర్బంధించి అరెస్టు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తొలుత ఉపాధ్యాయులు ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ వెనుక రోడ్ వద్దకు చేరుకుని అక్కడ నుండి ప్రదర్శనగా కలెక్టరేట్‌కు బయలు దేరారు. అయితే పోలీసులు వారిని అడ్డుకోవడంతో కొద్దిసేపు వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్పటికే అక్కడికి చేరుకున్న వందలాది మంది ఉపాధ్యాయులు గ్రూపులుగా విడిపోయి కలెక్టరేట్‌కు

(మిగతా 6లో)

మచిలీపట్నంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

15 నుండి దసరా ఉత్సవాలు

మంత్రులు కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత

ప్రజాశక్తి-విజయవాడ : భక్తులకు ఎటువంటి లోటుపాట్లు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా ఇంచార్జి, హెూం మంత్రి తానేటి వనిత అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్లపై సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దేవాదాయ, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా ఇంచార్జి, హెూం మంత్రి వర్యులు తానేటి వనిత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. భక్తుల మనోభావాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగి పడకుండా ఇప్పటికే దేవస్థానం పటిష్ట చర్యలు తీసుకుందని అయినప్పటికీ ముందస్తు జాగ్రత్తగా మరింత అప్రమత్తంగా అధికారులు ఉండాలన్నారు. విద్యుత్ కు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా అదనపు జనరేటర్లను, ప్రత్యేక పవర్ లైన్ ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. ఉత్సవాలలో చిన్నారులు తప్పిపోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రులు అన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు మాట్లాడుతూ ఆలయ అధికారులతో సమన్వయం చేసుకొని చిట్టచివరి భక్తుని వరకు అమ్మవారి దర్శనం కలిగేలా జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేస్తున్నామన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయ ఈవో డి. భ్రమరాంభ మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో అమ్మవారు తొమ్మిది అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారన్నారు. అక్టోబర్ 15వ తేదీ ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి అలంకారంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. అక్టోబర్ 20వ తేదీ శుక్రవారం మూలా నక్షత్రం సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్న అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారన్నారు. సమావేశంలో

(మిగతా 6లో)

మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు కొట్టు, వనిత, చిత్రంలో ఎంఎల్‌ఏలు విష్ణు, వెలంపల్లి, కలెక్టర్ డిల్లీరావు, సిపి రాణా, మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ దినకర్, ఆలయ చైర్మన్ రాంబాబు తదితరులు

ఎన్‌టిఆర్ జిల్లాలో అరెస్టుల పర్వం... ఉద్రిక్తం

- అంగన్‌వాడీలు, సిపిఎం నాయకుల ముందస్తు నిర్బంధం
- పలు స్టేషన్లకు తరలింపు
- పలువురు పరామర్శ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : పోలీసుల అక్రమ అరెస్ట్‌లకు నిరసనగా అంగన్‌వాడీలకు మద్దతుగా నిలిచి ఎంజి రోడ్డులో నిరసన తెలియజేయడానికి బయలుదేరిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటు పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, వి.వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రాము, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము, సిఐటియు ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమల, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.సోమేశ్వరరావు, నాయకులు బాబూరావు, శ్రీను, గురుమూర్తి, ప్రసాద్, రమణ, సుబ్బారావును అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌లో ఉన్న రాష్ట్ర నాయకులకు పలువురు తమ సంఘీభావం తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.వెంకటేశ్వరావు, దోనేపూడి కాశీనాథ్ సంఘీభావం తెలిపారు. మాజీ మంత్రి వడ్డే శోభనాధీశ్వర రావు అంగన్వాడీలకు అండగా నిలిచిన సిపిఎం నాయ కులను అరెస్టు చేయటం అమానుషమన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు దోనేపూడి శంకర్, జిల్లా నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రజానాట్యమండలి నాయకులు ఎస్.కె నజీర్, తెలుగుదేశం పార్టీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తమ సంఘీభావం తెలిపారు. జనసేన మైలవరం అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ), సిఐటియు మండల కార్యదర్శి యంమహేష్, అలేటి విఠల్‌రావు, ప్రజాసంఘాల నాయకులు చింతల శివ, బేబీ సరోజినీ,లింగాల పార్వతి, భాష, నారాయణ, మిడేమిల్స్ మంగమ్మ, రాజేశ్వరీ, చిట్టెమ్మ, నాగరాజు, వాసుదేవన్, వెనిగళ్ళ మురళీమోహన్, అమ్మాజీ తదితరులు సంఘీభావం తెలిపారు. **అజిత్‌సింగ్‌నగర్ :** అంగన్వాడీల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని రాష్ట్ర అంగన్వాడీ నాయకుల పిలుపుమేరకు విజయవాడకు బయలుదేరి వెళుతున్న అంగన్వాడీ మహిళా కార్యకర్తలను, రాష్ట్ర నలుమూలల నుండి విజయవాడకి వచ్చిన అంగన్వాడి మహిళ కార్యకర్తలను రైల్వే స్టేషన్లు బస్టాండ్లు వద్ద పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సోమవారం అంగనవాడి మహిళ కార్యకర్తలు అన్ని నియోజకవర్గాల నుండి అన్ని మండలాల నుంచి బయలుదేరి వచ్చారు. పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అనంతరం కొంతమందిని సింగ్‌నగర్ వద్ర కాలనీలో గల కళ్యాణ మండపంలో 150 మంది అంగన్వాడి మహిళా కార్యకర్తలను నిర్బంధించారు. కండ్రికలో గల లగడపాటి రాజగోపాల్ కళ్యాణమండపంలో దాదాపు 250 మంది అంగనవాడీ మహిళా కార్యకర్తలను నిర్బంధించారు. అరెస్ట్ అయిన అంగన్వాడీ మహిళా కార్యకర్తలకు సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎస్‌కె. నిజాముద్దీన్, కెవిపిఎస్ సిటీ సెంట్రల్ కార్యదర్శి సిహెచ్.శ్రీనివాస్, అనంతరం మహిళ కార్యకర్తలకు టి.బిస్కెట్స్, అందజేశారు. **పెనుగంచిప్రోలు:** వివిధ గ్రామాల్లోని అంగన్వాడీ కార్యకర్తలను ధర్నాకు వెళ్ళకుండా పోలీసులు కొంతమంది అంగన్వాడీ కార్యకర్తలకు నోటీసులు జారీ చేసి ఆదివారం రాత్రికే స్టేషనుకు తరలించారు. విషయం తెలుసుకున్న అంగన్వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు, సీపీఎం కార్యదర్శి గురవయ్య పలువురు నేతలు స్టేషనుకు చేరుకుని ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. సోమవారం రాత్రి వరకు స్టేషన్ వద్దనే వుంచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సువర్చలా, నాగమణి విజయలక్ష్మి, రమాదేవి, రజనీ, అనూరాధ, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రాస్తారోకో చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు రాస్తారోకో విరమించేది లేదని నినాదాలు చేశారు. కొంతసేపు అంగన్వాడీలకు పోలీసులకు వాగ్వాదం జరిగింది. అనంతరం అంగన్వాడీలను సిఐటియు నాయకులను బలవంతంగా వ్యాన్లు ఎక్కించి మైలవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్టేషన్ వద్ద కూడా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఆర్.ఆర్.వి.పుష్పకుమారి, కార్యదర్శి టి.శారద, పి.పద్మ, వి.రాజేశ్వరి, సిహెచ్.శారద, బి.భాయమ్మ, ఉష, సరోజినీ, ఝాన్సీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** సోమవారం తెల్లవారుజాము నుండి నందిగామ రూరల్ సిఐ ఆధ్వర్యంలో కంచికచర్ల ఎస్ఐ సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి మండలంలోని పరిటాల సమీపంలో దొనబండ చెక్‌పోస్ట్ వద్ద బందోబస్తు నిర్వహించారు. విజయవాడ వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు కంచికచర్ల,, నందిగామ, చిల్లకల్లు, వత్సవాయి, తదితర ప్రాజెక్టుల నుండి విజయవాడ వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను మహిళా పోలీసులు దొనబండ చెక్‌పోస్ట్ వద్ద నిలిపివేశారు. ఈ సందర్భంగా పోలీసులు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం జరిగింది. దొనబండ చెక్ పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకున్న అంగన్వాడీ కార్యకర్తలను ప్రత్యేక వాహనంలో ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్థానిక ఒసి క్లబ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఒసి క్లబ్ వద్ద అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. యూనియన్ నాయకులను ముందుగానే ఇళ్ళకు వెళ్ళి అదుపులోకి తీసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలతో పాటు మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులను అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిని మధ్యాహ్నం 3 గంటల తర్వాత స్వంత పూచీకత్తుపై విడిచిపెట్టారు. కంచికచర్ల ఒసి క్లబ్‌లో పోలీసులు అదుపులో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు సిఐటియు మండల అధ్యక్షుడు బెజ్జం భూషణం సంఘీభావం తెలిపారు. **నందిగామ :** చలో విజయవాడకు వెళుతున్న నందిగామకు చెందిన 45 మంది అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. నందిగామ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. అనంతరం ఓసీ క్లబ్ కు తరలించారు. సిఐటియు నాయకులు కట్టారపు గోపాల్, కర్రీ వెంకటేశ్వరావు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ఖండించారు. **వన్‌టౌన్ :** విజయవాడ గాంధీనగర్ అలంకార్ సెంటర్ నందు ధర్నా చౌక్‌కి వస్తున్న సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు యూనియన్లకు చెందిన అంగన్వాడీలను సోమవారం పోలీసులు విచక్షణా రహితంగా ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుని అరెస్టులు చేశారు. ఈ నేపధ్యంలో వన్‌టౌన్ రైల్వేస్టేషన్ వెస్ట్ ప్రాంతంలో, కనకదుర్గ దేవస్థానానికి వచ్చిన వారిలో కొంతమందిని కనకదుర్గా నగర్‌లో వన్‌టౌన్, భవానీపురం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన అంగన్‌వాడీలకు సిఐటియు పశ్చిమ సిటీ నాయకులు ఇ.వి. నారాయణ, వెంకట్రావు, సిపిఎం పశ్చిమ సిటీ సభ్యులు కె. సూరిబాబు, గాదె ఆదిలక్ష్మి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పరామర్శించి, వారికి సంఘీభావం ప్రకటించారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని వివిధ వైరస్‌లతో తీవ్రంగా దెబ్బతిన్న మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట వైరస్ సోకిన మిరప మొక్కలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఎకరాకు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. రైతు మొక్కలు వేసిన 20 రోజుల నుండి బొబ్బర్ రోగంతో పాటు, వివిధ వైరస్లతో తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు 12 వేల ఎకరాలు సాగు చేస్తే ఇప్పటికే పావలా వంతు పీకేసినట్లు తెలిపారు ప్రభుత్వ అధికారులు స్పందించి వ్యవసాయ శాస్త్రవేత్తలను పిలిపించాలన్నారు. పంటలను పరిశీలించి రైతులకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల సీతారామరెడ్డి మాట్లాడుతూ, మండలంలో రైతులు ఇప్పటికే ఆర్థిక నష్టం వాటిల్లి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇందులో కవులు రైతులు వడ్డీలకు తెచ్చి పెట్టుబడులు పెట్టినట్లు సీతారాం రెడ్డి వివరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలు అందజేశారు. అదేవిధంగా వ్యవసాయ మండల అధికారి బి సాయి శ్రీ కి మరో కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంజాయ్ చారి, జి.వీరభద్రం, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, జానిపాటి వెంకటేశ్వరరావు, దివ్వెల నాగేశ్వరరావు, రైతాంగం,తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో ఒకరు మృతి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : మండలం అట్ల ప్రగడ గ్రామానికి చెందిన భీమిరెడ్డి నాగిరెడ్డి (65) సోమవారం ఉదయం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మతునికి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ఇప్పటివరకు 10 లక్షల రూపాయలు వైద్యానికి ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం పార్టీ నేతలు మాట్లాడుతూ మండలంలో గత దశాబ్ద కాలంగా ఈ కిడ్నీ వ్యాధి మహమ్మారితో వందల మంది ప్రాణాలు కోల్పోతున్న ఈ ప్రభుత్వంలో చలనం కూడా రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ అమ్మిరెడ్డి పి.ఆనందరావు జెట్టి వెంకటేశ్వరరావు శనగల రామ కృష్ణారెడ్డి డి.రాముడు బి.గోపిరాజు దేశ రెడ్డి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

లేగదూడల ఆరోగ్య పరిరక్షణ

ప్రజాశక్తి - వత్సవాయి : మేలు జాతి పెయ్య దూడల పెంపకం ద్వారా అధిక పాల దిగుబడి సాధించవచ్చు అని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.విద్యాసాగర్ అన్నారు. సోమవారం మండలంలోని మంగలి గ్రామంలో బీసీ కాలనీలో అంకమ్మ తల్లి గుడి వద్ద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ గన్నవరం వారి సౌజన్యంతో గ్రామంలోని పశు కోసరులకు లేక దూడల ఆరోగ్య పరిరక్షణ అందాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులకు లేగ దూడల పెంపకంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ గణాభివద్ధి సంస్థ డాక్టర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేయబడిన పశు విర్య కణములుగా వాడటం ద్వారా ఆడ గోడలను పుట్టించి వచ్చని తెలిపారు.

రూ.81 వేలు పలికిన లడ్డు ప్రసాదం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో కాపుల బజార్లో గణేశుని నవరాత్రుల్లో భాగంగా సోమవారం మండలంలోని పలుచోట్ల గణేష్ నిమజ్జోత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో కాపులు బజార్ నందు అంకమ్మ తల్లి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డు ప్రసాదము అత్యధికంగా 81 వేలు పలికింది ఈ లడ్డు ప్రసాదాన్ని దాసరి పాండవులు పాడారు.

ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం : లిస్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలలో జరిగిన వివిధ పోటీలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్చరల్ ఈవెంట్ ఇన్స్ట్రుమెంట్ ప్లే (ఫ్లూట్), మదర్ ఎమోషనల్ సాంగ్ పోటీలలో కె.సాగర్, సి.యస్.ఈ విద్యార్థి ద్వితీయ స్థానాలు సాధించారు. స్కిట్ విభాగంలో నేషనల్ ఇంటిగ్రేషన్ కాన్సెప్ట్ లో యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థులు 22 మంది పాలొన్నట్లు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- నందిగామ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు – సంక్షేమంతో పాటు అభివద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు . ఆదివారం నందిగామ పట్టణ గహసారథులు – బూత్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ నిర్వహించారు. ఎంఎల్సి మ్నొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. సంయుక్తంగా కలిసి పనిచేసి పార్టీ విజయానికి కషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ సచివాలయ కన్వీనర్లకు – గహసారథులకు ప్రత్యేక భీమా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. భీమా రిజిస్ట్రేషన్ ఎన్ రోల్ మెంట్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

రాఘవ రాగిణికి సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆలయానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన మర్నీడి రాఘవ రాగిణి సోమవారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని, ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్ధా రాంబాబు, సింహాచలం, బచ్చు మాధవీ కష్ణ, కేసరి నాగమణి, పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని అడిగితే అరెస్టులు

తిరువూరు, విస్సన్నపేట : : వినగడప కట్టలేరుపై నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతూ 26వతేదిన ఛలో అసెం బ్లీకి సిపిఎం గంపలగూడెం మండల కమిటీ పిలు పుని చ్చిన నేపథ్యంలో సిపిఎంకు చెందిన తిరువూరు నాయ కులను పోలీసులు అరెస్ట్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు ఎస్వీ.భద్రం, పట్టణ కమిటీ సభ్యులు పంతంగి శ్రీనివా సరావు, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, చెరుకు సత్యనారాయణ, సప్పిడి సురే ష్, పార్టీ కార్యకర్త మోటూరు చింతయ్యలను వారివారి ఇళ్లకు వెళ్లి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు రాత్రి వరకు నిర్బంధించారు. ఆరు నెలల క్రితం తిరువూరు వచ్చిన ముఖ్యమంత్రి వినగడప బ్రిడ్జి నిర్మాణానికి రూ.25 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించినప్పటికీ అది నేటికీ ఆచ రణకు నోచుకోలేదన్నారు. **గంపలగూడెం :** నియోజకవర్గంలో అభివద్ధి కుంటుపడిందని, కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించాలని, ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలిస్తే ముందస్తు అరెస్టులు చేస్తారా?అని సిపిఎం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి ప్రశ్నించారు. గంపలగూడెం కట్టలేరు వంతెన తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీన చలో అసెంబ్లీ కార్య క్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా కార్య క్రమానికి చేరుకోకుండానే స్థానిక పోలీసులు నాయకులను ముందుగానే అరెస్టు చేసి స్థానిక స్టేషన్లో ఉంచారు. అరెస్టుయిన వారిలో మండల కమిటీ నాయకులను ఎం జె చారి, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, గుంటుపల్లి వీరభద్రం, మీసాల గోపాలకష్ణ, జానపాటి వెంకటేశ్వరరావు, దివ్యల నాగేశ్వరరావు, ఉన్నారు. **ఎ.కొండూరు :** మండల సిపిఎం నాయకులు, కార్యకర్తలు సోమవారం చలో అసెంబ్లీకి బయలుదేరగా ఎ.కొండూరు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించి నిర్బంధంలో ఉంచారు. అరెస్ట్ అయిన వారిలో మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. గోపిరాజు, పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మి రెడ్డి గొల్లమందల సర్పంచ్ డి.రాముడు ఉన్నారు.

ఎ.కొండూరులో...

విస్సన్నపేటలో

తిరువూరులో

విస్సన్నపేట : సిపిఎం విస్సన్నపేట మండల కమిటీ సభ్యులు పులిబల్ల ఏడుకొండలు గద్దల రామకష్ణ సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు అరెస్ట్‌లో ఉన్నారు. ఈ ఉద్యమాన్ని ముందు కొనసాగిస్తామని నాగరాజు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఆర్‌డిఒ కార్యాలయం ముందునిరసన తెలుపుతున్న రైతులు

నష్టపరిహారం పెంచాలని రైతుల నిరసన

ప్రజాశక్తి-గుడివాడ: రైతులకు నష్టపరిహారం పెంచాలని గుడివాడ సిపిఎం పార్టీ నాయకులు ఆర్ సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గుడివాడ ఆర్డీవో కార్యాలయం ముందు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్ సిపి రెడ్డి మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గం నందివాడ మండలంలో జనార్ధనపురం దగ్గర ల్యాండ్ ఎక్విజేషన్ చేశారని, సుమారు 108 ఎకరాలు మంచినీళ్ల కోసం ప్రభుత్వం ల్యాండ్ ఎక్విజేషన్ ప్రకటించడం జరిగిందన్నారు. ఈ 108 ఎకరాల్లో జనార్ధనపురం రెవెన్యూ పరిధిలో 10 ఎకరాలు ఉందని ఎకరం ఒక్క ఇంటికి రూ.55 లక్షలు గా నష్టపరిహారం నిర్ణయించారన్నారు. కానీ పక్కనే ఉన్న పాములపాడు రెవెన్యూ విలేజ్ లో ఎకరం రూ.35 లక్షల నిర్ణయించడం దారుణమన్నారు. ఈ జనార్ధనపురం గ్రామానికి ఆనుకుని ఉన్న పాములపాడు రెవెన్యూ గ్రామంలో సుమారు 40 మంది దళితులు ఉన్నారన్నారు. వాళ్లందరూ సన్నా చిన్నకారు దళితుల రైతులు ఉన్నారని వాళ్ళందరూ ఆందోళన చెందుతున్నారన్నారు. జనార్ధనపురంలో రెవెన్యూ గ్రామంలో ఎకరానికి 55 లక్షలు ఇచ్చి పక్కనే ఉన్న పాములపాడు గ్రానికి 35 లక్షలు ఇవ్వటమేంటని ప్రశ్నిస్తామన్నారన్నారు. రైతు సంఘం నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కూడా ఆలోచించి వాళ్లు సన్నా చిన్నకారు రైతులు కాబట్టి వాళ్ళు ఆ పంటల మీద ఆధారపడి జీవిస్తున్నారని రైతులకి నష్టపరిహారాలు పెంచాలని డిమాండ్ చేశారు. అయితే ఆర్డీవోని కలవడానికి వచ్చి రైతుల సమస్యలను తెలుపగా తమను వెళ్లి రిజిస్టర్ భూములు కాబట్టి రిజిస్ట్రేషన్ జిల్లా అధికారిని కలిసి వాళ్లతో మాట్లాడండి అని చెప్పడం జరిగిందన్నారు. రైతులు వ్యక్తిగత పిటిషన్ తీసుకొచ్చి వెనక్కి తిరిగి వెళ్లిపోవడం జరిగిందన్నారు. కాబట్టి రెవెన్యూ అధికారులు తక్షణం రైతులకి నష్టపరిహారం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సొంటి ఉమామహేశ్వరరావు గోట్రు ఎలీషారావు, రుంజల దయాకర్ రావు, దాసి ఏసురత్నం, రుంజల రవిబాబు తదితర రైతులు పాల్గొన్నారు.

కళాకారులకు శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం: పిఎన్ఎం శిక్షణా తరగతులు గన్నవరంలో అత్యంత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన కళాకారులకు పాటకు డప్పు ఏ విధంగా కొట్టాలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఖాసిం మాట్లాడుతూ వచ్చే నెల 4 నుండి 8వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో జరిగే పాటలు, నాటికలకు ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా మూడు జాతాలు ప్రారంభమవుతాయని, వాటిలో ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలు జనంలోకి తీసుకు వెళ్లేందుకు కళారూపాలు దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొండబాబు, శిక్షకులు ఎం.పరమేష్ పాల్గొన్నారు.

డప్పు కొట్టడంపై శిక్షణ ఇస్తున్న పరమేష్

రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లా ఉపాధి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ నెల 27వ తేదీ పది గంటలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులోని లేడీ యాంప్తిల్ ప్రభుత్వ కళాశాల అవరణలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి దేవరపల్లి విక్టర్ బాబు తెలిపారు. ఈ జాబ్ మేళా లో వరుణ్ మోటార్స్, నవత ట్రాన్స్పోర్ట్, మెడ్ ప్లస్, శ్రీ సిటీ, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొంటునట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం 8142416211 నెంబరును సంప్రదించాలన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి :కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పది, ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశపు మందిరంలో పదో తరగతి విద్యా బోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర అంశాలపై మండలస్థాయి అధికారులు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో తప్పనిసరిగా మండల విద్యాశాఖ అధికారులు నిర్వహించాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పని చేసినప్పుడే లక్ష్యాన్ని సాధించగలమన్నారు. పిల్లల చదువు విషయంపై తల్లిదండ్రులతో చర్చించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈవో తాహెరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రుణాలు మాఫీ చేయాలని రైతుల వినతి

ప్రజాశక్తి-గన్నవరం: రైతు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గన్నవరం తాహసిల్దార్ కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతాంగం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుందని చెప్పారు. గత ఎడాది రైతులకు రావలసిన కూలీ రవాణా చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఆర్.బి.కేల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని, అందులో నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులకు అనుగుణంగా ధాన్యం గిట్టుబాటు ధరలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మల్లవల్లి రైతుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం మల్లవల్లి పరిశ్రమలకు భూములు కోల్పోయిన రైతులకి న్యాయం చేయాలని సోమవారం మచిలీపట్నం స్పందన కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడి రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. ఎనిమిది సంవత్సరాలుగా సాగు భూములు త్యాగం చేసిన రైతులు నష్టపరిహారం కోసం తిరుగుతున్నారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై పోలీసులు కేసులు బనాయించి అరెస్ట్ చేశారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నెల రోజుల్లోగా సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరీదు శివరామకృష్ణ, చిమట రవివర్మ, యర్రంశెట్టి రాము, పొదిలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విద్యుత్ సుంకం, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇంధన సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో గత నాలుగు సంవత్సరాల్లో రూ.25 వేల కోట్ల ప్రజలపై వేసిందన్నారు. విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా మంగళవారం ఉదయం పది గంటలకు కలెక్టర్ ఆఫీసు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ వ్యవసాయానికి, ఇళ్లకు స్మార్ట్ మీటర్ల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకోవడానికి సిద్ధమయ్యారన్నారు. స్మార్ట్‌మీటర్ల విధానాన్ని ప్రజలు వ్యతిరేకించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు, ఎండి యూనస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ, ఎంఎల్ నాయకులు

రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న డిఆర్ఒ

ఓటర్లకు అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు : డిఆర్ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాబోయే సాధారణ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి సోమవారం కలెక్టరేట్లో తమ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనల జాబితా అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ బి శివనారాయణరెడ్డి, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్‌కుమార్, ముడ విసి రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆదాయం రూ.27.95 లక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వేమవరం గ్రామంలోని కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మచిలీపట్నం తనిఖీ అధికారి కె శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు, సభ్యులు పామర్తి వెంకటస్వామి, కొమ్మనబోయిన రవి శంకర్, వల్లూరు వెంకటరావు ఆధ్వర్యంలో లెక్కించగా 62 రోజులకు నగదు రూ.27,95,004, బంగారం 9 గ్రాములు, వెండి 290 గ్రాములు వచ్చినట్లు తెలిపారు.

విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ: రోటరీ క్లబ్ యువజనోత్సవాలలో పట్టణస్థాయిలో జరిగిన వివిధ ప్రతిభ పోటీలలో విద్యాలయ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అన్ని అంశలలో ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్లు బోప్పన వెంకటవిజయభాస్కర్, శాంతిలు తెలిపారు. సోమవారం స్థానిక విద్యాలయ పబ్లిక్ స్కూల్ అవరణలో విద్యార్థుల అభినందన సభను నిర్వహించారు. వక్తృత్వ పోటీలలో బొర్రా రేష్మశ్రీ, జానపద నత్య విభాగంలో కసిరెడ్డి దుర్గసత్య ప్రణవిశీర్షిక, కాగిత ఋష్వి, మజ్జి జోషికమణి, ఫ్యాన్సీ డ్రస్ విభాగంలో మూడెడ్ల ఆశ్రిత, ఋష్వి ప్రథమ స్థానాలు సాధించినట్లు తెలిపారు.

సర్వేతో రైతులకు శాశ్వత భూ హక్కు

ప్రజాశక్తి-ఘంటసాల: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా చేపట్టే రీ సర్వేకు రైతులు పూర్తి సహయ సహకారాలు అందించాలని రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పి.శ్రీనివాసరావు కోరారు. సోమవారం ఘంటసాల మండల పరిధిలోని మల్లాయి చిట్టూరు, కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రైతులకు రీ సర్వేపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మల్లాయి చిట్టూరులో మంగళవారం నుంచి రీ సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. సర్వే సిబ్బంది పొలాలను సందర్శించి సర్వే చేస్తున్న సమయంలో రైతుల వద్ద ఉన్న దస్తావేజులు తీసుకురావాలని, పొలానికి సంబంధించి హద్దులు కూడా చూపించి సర్వేకు సహకరించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో యందుకుదురు ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా, మల్లాయి చిట్టూరు గ్రామ ప్రముఖులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య, ఉపసర్పంచ్ చింతల నాగబాబు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు గన్నవరం నియోజక వర్గం నుండి ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు పత్రికలకు తెలిపారు. సోమవారం నాడు విజయవాడ పడమట బాలుర ఉన్నత పాఠశాల లో అండర్ 1417బాల బాలికలకు జిల్లా స్థాయి లో ఎంపికలు జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపిక లో గన్నవరం వి యస్ యస్. టి జాన్స్ హై స్కూల్ 9వ తరగతి విద్యార్థిని డి. నాగ ప్రియూష అండర్ 17 విభాగంలో అలాగే 8వ తరగతి విద్యార్థి జి. నాగ అజయ్ అండర్ 14 విభాగం లో అసమాన క్రీడా ప్రతిభ కనబరచడంతో ఎంపిక కమిటీ వీరిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నాగరాజు తెలిపారు. ఈ నెల 29నుండి వచ్చే నెల 1వరకు తెనాలి లో జరిగే ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల హ్యాండ్ బాల్ పోటీలలో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని నాగరాజు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలు భాగ్య లక్ష్మి ని మరియు ప్రతిభ కనబరిచిన ప్రియూష ,అజయ్ లనుపాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శులు తోట అజయ్ కుమార్, ఆర్. సీజర్ రెడ్డి, నాగరాజు అభినందించారు.

వివి ఇనిస్టిట్యూట్‌లో ఫార్మసిస్ట్ వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక వివి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఐపిఎ గుడ్లవల్లేరు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్ట్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఏలూరు సిఆర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.నరేంద్రబాబు మాట్లాడుతూ ఒక వ్యాధికి నూతన ఔషధాన్ని. రూపొందించి ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఫార్మసిస్ట్‌పై ఉందన్నారు. డాక్టర్ ఎస్.కె అమీనాబీ, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు రచించిన ఫార్మా కాలజీ అండ్ టాక్సీ కాలజీ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్స్ సైన్సెస్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు, డాక్టర్ టి ప్రశాంతి, ప్రొఫెసర్ బి.మోహన్‌గాంధీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, వైపిసి ప్రసాద్, వైవి కృష్ణారావు పాల్గొన్నారు.

అడుగడుగునా అడ్డంకులు...అరెస్టులు

అంగన్‌వాడీలపై విరుచుకుపడ్డ పోలీసులు

అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులపై పోలీసులు విరుచుకుపడ్డారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన 'చలో విజయవాడ'ను భగ్నం చేసేందుకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. అనుమతుల్లేవంటూ అరెస్టులకు పాల్పడ్డారు. నాయకులు, కార్యకర్తలను విజయవాడ ధర్నాచౌక్‌కు వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులతో పాటు వారికి మద్దతుగా నిలిచిన సిపిఎం, ప్రజాసంఘాల నాయకులను దొరికిన వారిని దొరికినట్లు ఎక్కడికక్కడ అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. మహిళలని కూడా చూడకుండా బలవంతంగా ఈడ్చుకెళ్తూ పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు.

అరెస్టుల పర్వం

సుబ్బరావమ్మ

అంగన్‌వాడీలపై పోలీసుల ప్రతాపం

అరెస్టుల పర్వం

ఎవి నాగేశ్వరరావు

బాబూరావు

డివి కృష్ణ

కార్మికులకు మద్దతుగా సిపిఎం నేతలు

కమల

సిపిఎం నేతలు

భారీగా వాహన, పూజ రుసుముల పెంపు

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : హనుమాన్ జంక్షన్ లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో వాహన పూజల రుసుములను భారీగా పెంచేందుకు పాలకమండలి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇప్పటి వరకు ఉన్న పూజ రుసుములను మూడింతలు పెంచి పాలకమండలి చైర్మన్, అలయా కార్యనిర్వాహణ అధికారి నిర్ణయం తీసుకుని దేవాలయ ప్రాంగణంలో నోటిస్ బోర్డ్ లో ప్రతిని అంటించారు. ద్విచక్ర వాహనానికి ప్రస్తుం రూ. 25 ఉండగా.. దాన్ని రూ.100కి పెంచారు. మూడు, నాలుగు చక్రాల వాహనాలకు రూ.50 నుంచి రూ.200కి నాలుగు చక్రాలకు పైబడిన వాహనాలకు రూ.300గా పెంచినట్లు పేర్కొన్నారు. దీనికి సంబం ధించిన అభ్యంతరాలను 10 రోజుల్లో కార్యాలయానికి లిఖిత పూర్వకంగా తెలపాలని నోటీస్లో పేర్కొన్నారు. ఈనెల 20న సంతకాలు చేసి 24న నోటీస్ బోర్డులో పెట్టడం గమనార్హం.

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రం అంత చీకటి మయాంగా తయరైందని మాజీ ఎంపి మాంగటి వెంకటేశ్వరరావు(బాబు), మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావులు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 13వ రోజు రిలే నిరహరదీక్షలను తెలుగు మహిళాలుచే అధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న నాయకులకు పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పవతి, యర్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మీ, మదాల సునీత, కొల్లి రమ్య, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలోని మద్రివాడ, గోపువారిపాలెం పెద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొని మాట్లాడారు. టిడిపి మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, లింగమనేని రామారావు, రాజేంద్రప్రసాద్, మద్రివాడ గ్రామ సర్పంచ్ ఒంపుకడవల ఫ్రాన్సిస్, జక్క శ్రీనివాసరావు, కందిమల్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో అవనిగడ్డ పార్టీ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం దీక్షల్లో అవనిగడ్డ ఎనిమిదో వార్డుకు చెందిన పార్టీ కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. మండలి వెంకట్ రామ్ నల్ల కండువాలు వేసి దీక్షలను ప్రారంభించగా సాయంత్రం బుద్ధ ప్రసాద్ వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. నలుకుర్తి వెంకటరావు, పైడి పాముల బాబురావు, కొల్లూరు మోహన్, నలకుర్తి రాము, నలుకుర్తి చంద్ర, నలుకుర్తి కిషోర్, దొవారి జోషి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అరెస్టుల పర్వం...

• నగరంలో తీవ్ర ఉద్రిక్తత

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీలపై పోలీసులు అరెస్టుల పర్వం సాగించారు. వారిపై పోలీసులు ప్రతాపం చూపారు. దొరికిన వారిని దొరికినట్లు విశక్షణారహితంగా అరెస్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన వేలాది మంది అంగన్‌వాడీ మహిళల పట్ల పోలీసులు క్రౌర్యం ప్రదర్శించారు. వేతనాలు పెంపుతో పాటు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం విజయవాడ ధర్నాచౌక్‌లో మహాధర్నా చేసేందుకు బయలు దేరిన అంగన్‌వాడీలను భారీగా మొహరించిన పోలీసులు అరెస్టులు సాగించారు. గంటల తరబడి ఈ ప్రక్రియ సాగింది. దీంతో నగరంలోని ఆయా ప్రధాన కూడళ్ల వద్ద యుద్ధ వాతావరణం నెలకొన్నది. అంగన్‌వాడీల నినాదాలతో ఆయా ప్రాంతాలు దద్దరిల్లాయి. ఈ క్రమంలో పోలీసులకు, అంగన్‌వాడీల నడుమ పెద్ద ఎత్తున తోపులాటలు, పెనుగులాటలతో ఆయా ప్రాంతాల్లో ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసుల అత్యుత్సాహం కారణంగా పలువురు అంగన్‌వాడీ మహిళలు సొమ్మసిల్లి పడిపోయారు. తోపులాట వత్తిడికి తట్టుకోలేక దేవి అనే మహిళ ఎఆర్ గ్రౌండ్‌లో సొమ్మసిల్లిపడిపోయింది. అలాగే అనంతపురం జిల్లాకు చెందిన శకుంతలకు గాయం కావడంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అరెస్ట్ సమయంలో అంగన్‌వాడీల చెప్పులు పోయి, బట్టలు చినిగిపోయాయి. అంగన్‌వాడీల ఆందోళనకు సంబంధం లేని రోడ్డు మీద వెళ్తున్న అనేక మంది మహిళలనూ అరెస్టు చేయడం గమనార్హనం, వీరిలో ఎంబివికెలో బ్యూటిఫికేషన్ శిక్షణ కోసం వచ్చిన మహిళలు, సరుకుల కోసం దుకాణాలకు వెళుతున్న మహిళలు, మధ్యాహ్న భోజనం కార్మికులు, చివరకు ఓ మహిళా ఉపాధ్యాయురాలూ ఉన్నారు. నగర వ్యాప్తంగా పోలీస్టేషన్, పిఎన్ బస్‌స్టేషన్ తదితర ఏరియాల్లో ఈ అరెస్టులు జరిగాయి. అయితే అరెస్టు చేసిన వారికి కనీసం సరైన భోజన సదుపాయం కూడా కల్పించలేదు. దీంతో పలువురు అంగన్‌వాడీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరడమే తాము చేసిన తప్పిదమా అంటూ నేతలు, అంగన్‌వాడీ మహిళలు మండిపడ్డారు. అంగన్‌వాడీ మహిళల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలని కోరటమే అక్రమమా అంటూ ఆయా పార్టీల నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం పోలీస్టేషన్‌కు తరలించిన మిగిలిన నేతల్లో శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఎ కమల, నాయకులు పి కృష్ణ, చింతల శ్రీను, వి గురుమూర్తి, బాబురావు, వరప్రసాద్, కోరాడ రమణ, చింతల శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు, వై సుబ్బారావు తదితరులు ఉన్నారు. అరెస్ట్ చేసిన సిపిఎం నేతలందరినీ సొంత పూచీకత్తుపై సాయంత్రం విడుదల చేశారు.

అరెస్టులతో ఉద్యమం ఆపలేరు

ప్రజాశక్తి-గన్నవరం : అరెస్టులతో ఉద్యమం ఆపలేరని సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరరావు అన్నారు. విజయవాడలో ఉద్యమంలో పాల్గొన్న అంగన్వాడీలలో 30 మందిని అరెస్టు చేసి గన్నవరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు అంగన్వాడీలను కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అంగ న్వాడీల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని మండి పడ్డారు. అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆపలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాతబ్బాయి పాల్గొన్నారు.

టూరిజం యువ క్లబ్స్ ఏర్పాటు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ప్రపంచ పర్యాటక దినోత్సవంలో బాగంగా పర్యాటక ప్రాంతాల పట్ల చైతన్యానికి టూరిజం యువ క్లబ్స్ ఏర్పాటు చేస్తునట్లు జిల్లా కలెక్టర్ పి. రాజ బాబు తెలిపారు. పర్యాటక శాఖ, కష్ణా జిల్లా ఆద్వర్యంలో సోమవారం స్థానిక స్పందన మీటింగ్ హాల్లో యువ క్లబ్స్ ను లాంచనంగా ప్రారంభిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్ధి స్థాయి నుండే చారిత్రిక, పర్యాటక ప్రాంతాల పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో టూరిజం యువ క్లబ్స్ ను ప్రారంభిస్తునట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి బోటింగ్ క్లబ్, విజయవాడ వారు స్పాన్సర్ చేసిన టోపీలను విద్యార్ధులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్, సి.ఈ.ఓ, తరుణ్ కాకాని, జిల్లా పర్యాటక అధికారి ఫణి ధూర్జటి, మేనజేర్ రామ్ లక్ష్మన్, లేడి యంప్తిల్ కాలేజీ కామర్స్ లెక్చరర్ ఎల్. హరి బాబు, హిందూ కాలేజీ, ఎన్.సి.సి కోఆర్డినేటర్, ఎస్.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజీకి చెందినా యువ టూరిజం క్లబ్స్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

జిల్లాలో అంగన్‌వాడీల అరెస్ట్ దృశ్యాలు

గన్నవరంలో...

జగ్గయ్యపేటలో...

కంచికచర్లలో..

మైలవరంలో...

నందిగామలో...

విజయవాడ వన్‌టౌన్‌లో...

పెనుగంచిప్రోలులో...

అజిత్ సింగ్‌నగర్‌లో...

ముందస్తుగా అరెస్టులు, నిర్బంధం

ప్రజాశక్తి - విజయవాడ, ఇబ్రహీపట్నం : అంగన్వాడీల ఆందోళన నేపథ్యంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ ఇంటికి ఆదివారం అర్ధరాత్రి పోలీసులు వెళ్లారు. ఆమె కుటుంబ సభ్యులకు నోటీసు ఇవ్వడానికి ప్రయత్నించారు. ఇంటి బయట పికెట్ ఏర్పాటు చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి, రాష్ట్ర నాయకులు ఎన్‌సిహెచ్.సుప్రజ, సిఐటియు రాష్ట్ర నాయకులు వి.ఉమామహేశ్వరరావు, ఐఎఫ్‌టియు నాయకులు పోలారి, ఎఐటియుసి నాయకులు ఓబులేసు తదితరులను ముందస్తుగా గృహ నిర్బంధంలో ఉంచారు.

స్టేషన్‌కు వి.శ్రీనివాసరావుతోపాటు 14 మంది నేతల తరలింపు

అంగన్‌వాడీల అరెస్టులను ఖండిస్తూ బందర్‌రోడ్డులోని బాపూ మ్యూజియం వద్ద నిరసనకు వెళుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్. బాబూరావు, వి. వెంకటేశ్వర్లు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కష్ణ, డివైఎఫ్‌ఐ రాష్ట్ర అద్యక్షుడు వై రాము, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమల, డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కష్ణ తదితరులు 14 మందిని అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌కు తరలించారు. సాయంత్ర 7 గంటల సమయంలో వారిని సొంతపూడికత్తుపై విడుదల చేశారు. వారిపై ఐపిసి 143, 188, 341, రెడ్‌విత్ 149, పోలీసు యాక్ట్ సెక్షన్ 32 క్రైం నెంబరు 300/23 కింద విజయవాడ గవర్నరుపేట పోలీస్టుషన్లో కేసు నమోదు చేశారు.

నేటి నుండి తెలుగు రాష్ట్రాల స్థాయిలో కళాశాలలు, వర్సిటీల విద్యార్థులకు నాటిక పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుమధుర కళానికేతన్, జాషువా సాంస్కృతిక వేదిక, ఆంధ్రనాటక కళాసమితి, సిద్ధార్థ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యాన ఈనెల 26, 27, 28 తేదీల్లో విద్యార్థులకు నాటిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు యువతరంగం గౌరవాధ్యక్షులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, అధ్యక్షులు డాక్టర్ ఎం.సి.దాస్, ప్రధాన కార్యదర్శులు పి.భాస్కరశర్మ, నన్నపనేని నాగేశ్వరరావు, కరస్పాండెంట్ జి.నారాయణరావు, ఉపాధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. 'యువ తరంగం' పేరుతో విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లోని చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో తెలుగు రాష్ట్రాల స్థాయి కళాశాలలు, యూనివర్సిటీల స్థాయిలో విద్యార్థులకు నాటిక పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 26వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రారంభ సభ జరుగుతుందని తెలిపారు. 'ఇంకానా...!', 'దంతవేదాంతం', 'ఊసరవెల్లి' నాటిక ప్రదర్శన ఉంటాయని తెలిపారు. అలాగే 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రారంభ సభ జరుగుతుందని, 6.30 గంటలకు విశాఖపట్నం నవ చైతన్య నాటక సమాజం వారి 'ఇంతింతై' నాటిక, నిజామాబాద్ జాబిల్లి కల్చరల్ సొసైటీ వారి 'అసురవేదం' నాటిక ప్రదర్శన ఉంటాయని తెలిపారు. 28వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతి సభ ఉంటుందని, అనంతరం 6.30 గంటలకు విజయవాడ న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆర్ట్స్ వారి 'కపిరాజు' నాటిక, 7.30 గంటలకు విశాఖపట్నం నవరస థియేటర్ ఆర్ట్స్ వారి 'ముళ్లతీగలు' నాటిక, 8.30 గంటలకు మంగళవారి డాన్ బాస్కో స్కూల్ వారి 'శకుంతలోపాఖ్యానం' నాటిక ప్రదర్శన ఉంటాయని తెలిపారు.

భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

'యంగ్ తరంగ్'లో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ : 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ బ్రిటిషువారిపై పోరాడిన విప్లవవీరుడు భగత్‌సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ అన్నారు. జాషువా ఉత్సవాల్లో భాగంగా సోమవారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలోని చుక్కపల్లి ఆడిటోరియంలో యంగ్‌తరంగ్, జానపద, ఆధునిక నత్య ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. 'యువశక్తికి, నవశక్తికి సందేశం భగత్‌సింగ్' పేరుతో నిర్వహించిన ఈ ప్రదర్శనల్లో నగరంలోని 20 కళాశాలలు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నత్య విశారద పిళ్ళా ఉమామహేశ్వరపాత్రుడు అధ్యక్షతన జరిగిన సభలో సుంకర రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ యువతరానికి భగత్‌సింగ్ ఆదర్శవంతుడన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం చిరునవ్వుతో ముద్దాడిన వీరుడని కొనియాడారు. నేటి యువత ఆట పాటలు, నృత్యాల్లో ప్రావీణ్యం సాధించడమే కాకుండా సామాజం కోసం కూడా తమవంతు కషి చేయాలన్నారు. ఎంతో ఉత్సాహంగా నత్యప్రదర్శనలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. పిళ్లా అధ్యక్షోపన్యాసం చేస్తూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా జాషువా సాంస్కృతిక వేదిక ప్రతి సంవత్సరం యువతీయువకులకు నత్యప్రదర్శనలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. ప్రముఖ కవి అనిల్ డ్యానీ మాట్లాడుతూ సమాజంకోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ లాంటి వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి జాషువా సాంస్కృతిక వేదిక మంచి వేదికను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక బాధ్యులు ఐజాక్ న్యూటన్, గుండు నారాయణ, డి.వి.రాజు తదితరులు మాట్లాడారు.

పట్టుదల, అంకితభావం ఉంటే ఏదైనా సాధ్యమే

ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షులు యడ్ల స్వరూప

ప్రజాశక్తి - విజయవాడ : పట్టుదల, అంకితభావంతో కృషి చేస్తే దేనినైనా సాధించొచ్చని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ దివాస్ అధ్యక్షులు యడ్ల స్వరూప అన్నారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె), ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ దివాస్ సంయుక్తంగా మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప మాట్లాడుతూ కుటుంబాన్ని, పిల్లలను, పెద్దవారిని వదిలి బయటికి వెళ్లటానికి అవకాశంలేని వారికి ఇంట్లో పనులు చేసుకుంటూ చేసుకునే వృత్తి టైలరింగ్ అన్నారు. తమతో కలిసి పనిచేస్తూ ఇటీవల మరణించిన తమ సహచరులు కోనేరు అనూష జ్ఞాపకార్థం ఈ శిక్షణకు సహకారం అందిస్తున్నామని చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ పూర్వ అధ్యక్షులు, అసిస్టెంట్ గవర్నర్ యడ్ల పార్థసారథి మాట్లాడుతూ విద్య నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధంలేదన్నారు. ఆసక్తితో నేర్చుకోవడానికి అనువైన వాతావరణం, మిషన్లు, మంచి శిక్షకులను అందిస్తున్న ఎంబి విజ్ఞాన కేంద్రం కృషిని అభినందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ నాయకులు కోనేరు మధు తన భార్య జ్ఞాపకార్థం ఈ శిక్షణకు రూ.15 వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణను ఉపయోగించుకుని అందరూ ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఎంబివికె మహిళా విభాగం కన్వీనర్ పి.విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ నాయకులు నారాయణ, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ దివాస్ బాధ్యులు రేవతి, లలిత, బ్యూటీషియన్, టైలరింగ్ టీచర్లు ప్రణవి, గాయత్రి పాల్గొన్నారు.

దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సభ

పాల్గొన్న తెలంగాణా గవర్నర్

ప్రజాశక్తి - విజయవాడ : దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సభ సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది. ఈ సందర్భంగా 'కంప్లీట్ వర్క్స్ ఆఫ్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ' పేరుతో 15 గ్రంధాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిళ సుందర రాజన్ సై హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధరేశ్వరి, ఆర్‌ఎస్‌ఎస్ సహ క్షేత్ర ప్రచారక్ భరత్ జీ, మాజీ ఎంపి గోకరాజు గంగరాజు, మహేష్ చంద్ర శర్మ, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

మచిలీపట్నంలో అరెస్టయిన ఉపాధ్యాయులు

జిపిఎస్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల నిరసన

వస్తుండగా, ధర్నాచౌక్ వద్ద పోలీసులు మరోసారి అడ్డగించారు. దీంతో మళ్లీ వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు...సుమారు 60 మంది ఉపాధ్యాయులను అరెస్ట్ చేసి మచిలీపట్నం, చిలకలపూడి, ఇనగుదురు పోలీస్ స్టేషన్లకు తరలించారు. మధ్యాహ్నం వరకు ఆయా స్టేషన్లలో ఉంచి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.లంకేశ్, ప్రధాన కార్యదర్శి డి అశోక్ కుమార్, ఎపిసిపిఎస్ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు పి.సత్య నారాయణ, జిల్లా అధ్యక్షులు కె.రాం ప్రసాద్, ఎన్‌టిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాస్, కో చైర్మన్ కుంపటి రాజేంద్ర ప్రసాద్, కో చైర్మన్ మట్టా రాజేష్, ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ బి.కనకారావు, పి.ఇమ్మానుయేల్, ఇవి.రామారావు, ట్రెజరర్ ఎ.ఆర్.అస్లాం, ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్, ఎస్‌సి, ఎస్‌టి యుఎస్ రాష్ట్ర అధ్యక్షులు మద్ది రాజేంద్రప్రసాద్, యుటిఎఫ్, రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వర రావు, ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తమ్ము నాగరాజు, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు ఎంఎస్‌వి.ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, మండవ శ్రీనివాస్, కొమ్ము ప్రసాద్, కె.శేషగిరి, కొక్కిలి గడ్డ నాంచారయ్య, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో...

విజయవాడలో కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నేతలు

విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ, ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలుపరచాలని కోరుతూ ఎపిసిపిఎస్‌ఇఎ, ఫోర్టో, ఎపిసిపిఎస్‌యుఎస్ సంఘాల మద్దతుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ చెన్నుపాటి మంజుల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎల్ సాయి శ్రీనివాస్, ఫ్యాప్టో ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ సయ్యద్ ఖాసిం, ఎన్టీఆర్ జిల్లా ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఏ సుందరయ్య, కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాసరావు అనుగ్రహ ప్రసాద్ ఏపీటీఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ ఏపీటీఎఫ్ 1938 జిల్లా నాయకులు రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

15 నుండి దసరా ఉత్సవాలు

శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు వర్ధన్, నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, శాసన మండలి సభ్యులు రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.A. No. 95/2022, E.A. No. 96/2022, E.A. No. 97/2022 & E.A. No. 98/2022 in E.A. No. 04/2022 in E.P. No. 21/2013 in O.S. No. 851/2013
Between :
గుంజా నాగశేషు మరియు వగైరాలు
... పిటీషనర్లు మరియు డిహెచ్‌ఆర్‌లు
మరియు
వై.మధుసూధనరావు మరియు వగైరాలు
... రెస్పాండెంట్స్ మరియు జెడిఆర్‌లు
టు,
11వ రెస్పాండెంటు : గుంజ (యజ్జల) జోయ్ స్మిత్, తండ్రి : లేట్ గుంజ (యజ్జల) మోహన్ రాజీవ్‌గాంధీ, హిందూ, సుమారు 2 సం॥ల వయస్సు, మైనర్ గావున వారి తరఫున అతని తల్లి మరియు సహజ సంరక్షకురాలు అయిన గుంజా జోస్మేరీ
పై నెంబరు పిటీషన్లో కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ముట్టనందున మరియు మీరు నోటీసులను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున మీ నోటీసు నిమిత్తం కోర్టువారు తేది : 06-10-2023న వాయిదా వేసినారు. తేది : 06-10-2023న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
వాయిదాతేది : 6-10-2023
(కోర్టువారి అనుమతితో)
స్థలం:విజయవాడ
తేది:25-9-2023
జె.వి.రమణ,
న్యాయవాది, విజయవాడ.
సెల్ : 9849241918

మహారాజశ్రీ Deputy Rigistrar of Chits Ongole.
A.R.C. NO : 25/2023
CCKR. Chits &Finance (P) LTD
Ongole (వాది తరపున Asst Manager,
Y .Ramana Reddy) ..... వాది.
వర్సెస్
Onguri jyashmavi & 5 Others ..ప్రతివాదులు
దావా సమన్లు
To
Opp3
Soora Krishna Reddy
S/O Sai Reddy khalasi helper o/o
CHG/BZA/SSE/C&W, S.C.RAILWAY
Vijayawada Railway Station,
Vijayawada..
పై నంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 10-10-2023 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియ జేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయ బడునని తెలియజేయడమైనది
వాయిదా తేది :10-10-2023
Order by
Deputy Registrar of Chits Ongole

IN THE COURT OF THE 2ND ADDL. DIST. JUDGE: KURNOOL AT ADONI
M.V.O.P.No. 43/2021
Between:
Battula Savitri. ...Petitioner
V/S
1.Golagani Satyanarayana
2.Kilari. Appala Naidu
3. New India Assurence Com.Ltd. ...Respondents
NOTICE TO RESPONDENT No. 1 and 2
1.Golagani Satyanarayana S/ Koteswara Rao, (Driver), F.F.-4, Plot No.73, YSR Colony, Jakkampudi, Vijayawada, Krishan Dist.
2.Kilari Appala Naidu S/o Appudu, H.No.5-6-59-89, Bhimannawari Street, Vijayawada, Krishna Dist.
Take notice that the above M.V.O.P.NO.43/2021 Posted to 12-10-2023 for we are appearance we are hereby informed to appear before the above said court in person or through advocate failing which you will be set ex party and the M.V.O.P 43/2021 will be decided in your absence.
(By order of the court)
B.NETTEKANTAIAH,
L.SAI KEERTANA
ADVOCATE,
ADONI.
CELL: 9440342305

విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ వినతి

వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. జిల్లావ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యల్ని అధికారులకు వివరించారు. నాడు నేడు పనులను త్వరగా పూర్తిచేసి సొంత భవనాల కేటాయించాలని . ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుపరచాలని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సొంతభవనాలు కేటాయించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న అమ్మఒడి వసతి దీవెన, విద్యాదీవెన అందించాలన్నారు. వైద్య విద్య పేద బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య విద్య లో తీసుకొచ్చిన జీవో నెంబర్ 107, 108,లను రద్దు చేయాలని అదేవిధంగా జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం , జిల్లా ఉపాధ్యక్షులు వి.కీర్తి జిల్లా కమిటీ సభ్యుల సమీర్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' పెండింగ్ అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : జగనన్నకు చెబుదాం పెండింగ్ అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో స్పందన నిర్వహించి డిఆర్వో పి వెంకటరమణ, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డిలతో కలిసి స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు మెరుగైన పరిష్కారం కోసం "జగనన్నకు చెబుతాం" ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పరిష్కారానికి క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి, సంతృప్తికరమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జ్యోతి బసు, ముడా విసి రాజ్యలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి తాహెర సుల్తానా,జిల్లా పంచాయతీ అధికారి ఎస్ వి.నాగేశ్వర్ నాయక్, జిల్లా టూరిజం అధికారి ఫణి ధూర్జటి తదితరులు పాల్గొన్నారు.

సహాయకురాలు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి నారాయణరావు నగర్ లోని చల్లపల్లి 2 అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టు భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చల్లపల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆది లక్ష్మి తెలిపారు. మొవ్వ ఐసిడిఎస్ పరిధిలోని చల్లపల్లి నారాయణరావు నగర్ అంగన్వాడి2 కేంద్రంలోని ఆయా పోస్ట్ కు ఓసి క్యాటగిరి నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకునేఅభ్యర్థులు 2023 మే ఒకటి నాటికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని 35 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు పదో తరగతి పాస్ అయి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు ఫారం తో పాటు కులము ఆదాయము ఆధార్ విద్యార్హత సర్టిఫికెట్లు గజిటెడ్ సంతకంతో ఉండాలన్నారు. వివిధ అనుభవ సర్టిఫికెట్లను దరఖాస్తు ఫారం నకు జతపరిచి రెండు పాస్పోర్ట్ ఫోటోలను జత చేయాలన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను మొవ్వ ఐసిడిఎస్ కార్యాలయంలో అందించాలని కోరారు.

29న మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సామాజిక న్యాయానికై మహాధర్నా వాల్ పోస్టర్ ను సిపిఎం నాయకులు ఆదివారం సాయంత్రం వల్లూరుపాలెం గ్రామంలో ఆవిష్కరించారు. మండల కార్యదర్శి సేలం ప్రకాష్ రావు,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జుజ్జువరపు యోసేపు, ఎం రామ్మోహన్రావు, ఏ.సునీత, కోటేశ్వరమ్మ, రామకష్ణ, అంబటి శ్రీను తదితర సిపిఎం పార్టీ నాయకులు వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈనెల 29న విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలంతా ఈ ధర్నాలో

పాల్గొనాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ చట్టాలను నీరు గారిచే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగానూ, సబ్ ప్లాన్ల చట్టాల అమలుకు,ప్రభుత్వ రంగాలను కాపాడటం కోసం ఈ ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

చెస్ పోటీల్లో చల్లపల్లి విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-చల్లపల్లి : జిల్లాస్థాయి చెస్ పోటీల్లో చల్లపల్లి విద్యార్థిని ప్రతిభను చాటి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ అకాడమీ, చెస్ అసోసియేషన్, స్కాట్ సైన్ ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో కానూరులో జరిగిన చెస్ టోర్నమెంట్ అండర్ 12 విభాగంలో చల్లపల్లి మదర్ థెరిస్సా స్కూల్ 8వ తరగతి విద్యార్థిని గీతార్థ సాయి జిల్లాస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచింది.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో అందరికీ ఆరోగ్యం

పమిడిముక్కల మండలంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఆరోగ్యం విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి రోగాలు ఏమైనా ఉంటే యాప్లో నమోదు చేస్తామని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమత అన్నారు. సోమవారం మండలంలోని కమలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురజాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసం గించారు. ఆరోగ్యం అందరికీ అందాలని ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, సూపర్వైజర్స్, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రారంభించారు. మండల పరిధిలోని గొల్లనపల్లిలో వైద్య,ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకో వడంతో పాటు కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ బీపీ, షుగర్,హెచ్.బి టెస్టులతో పాటు జ్వరంతో ఉన్న వారికి మలేరియా, డెంగ్యూ టెస్టులు కూడా నిర్వహిస్తున్నారు. ఈసం దర్భంగా ఎంపిహెచ్ఈఓ జె.కె రాజు మాట్లాడుతూ అక్టోబర్ 10న గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.ఏయన్ఎం కె.బలు సులమ్మ, ఎం. యల్.హెచ్.పి ప్రేమావతి, పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : జనహిత కార్యక్రమాలు, సామాజిక సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయ మని ఉయ్యూరు ఆర్డీవో ఎన్.విజయకుమార్ కొనియాడారు. లయన్స క్లబ్ ఆఫ్ ఉయ్యూ రు చైల్డ్ క్యాన్సర్పై రూపొందించిన అవగాహన ప్రచార పోస్టర్ను సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ ప్రజారోగ్య అంశంలో ముఖ్యంగా చిన్న పిల్లల క్యాన్సర్ వంటి అంశాన్ని తీసుకుని లయన్స్ క్లబ్ ప్రచారం చేయడం అభినందనీయమన్నారు. ఆహారపు అలవాట్లు, రోజువారీ జీవనశైలి విషయాల్లో జాగ్రత్త వహిస్తూ ప్రజలు ఆరోగ్యంగా జీవించాలన్నారు. ప్రజాప్రయోజన, సామాజికపరమైన అంశాలలో జన చైతన్యం కోసం అవగాహనకు ప్రతినెలా ప్రచార పోస్టర్లు రూపొందించి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ అన్నారు. తహసీల్దార్ మస్తాన్, క్లబ్ కార్యదర్శి న ల్లా శ్రీనివాస్, సభ్యులు దినవహి ప్రసాద్, పూర కిషోర్ పాల్గొన్నారు.

1 నుంచి వారాహి విజయ యాత్ర

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాలుగో విడత చేపట్టబోయే వారాహి విజయయాత్ర అక్టోబర్ 1 అవనిగడ్డ నుండి ప్రారంభిం చబోతున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిత్రపక్షాలతో పొత్తు గురించి వైసిపి అరాచక పాలన గురించి రాష్ట్రంలోని ప్రధాన సంస్థల గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడతారని చెప్పారు. కావున అవనిగడ్డలో జరిగే బహిరంగ సభకు నియోజకవర్గంలోని జనసైనికులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా శేషుబాబు కోరారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకి గురై మునిగిపోయిన వరి పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని, సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సోమవారం బంటుమిల్లి తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-2022 సార్వ వరి పంట ధాన్యం తాలూకా రవాణా చార్జీలు రైతులు ఖాతాలో జమ చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఒకేసారిగా రైతులు, కౌలు రైతుల వ్యవసాయ రుణాలు పూర్తిగా రద్దు చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంకదాసుల అజయ్ గోష్, మలిశెట్టి శివరాం ప్రసాద్, సుజ్ఞానం, జనార్ధనరావు, సమ్మెటి నాచర్య, జన్నావుల కన్నారావు, గొరిశెట్టి వెంకటనారాయణ, గొరిశెట్టి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలందించాలని ఏపీసీపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ దేవరకొండ సుబ్బారావు అన్నారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో సోమవారం ఉయ్యూరు డివిజన్లో విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో అభివద్ధి కార్యక్రమాలు, నిర్వహణపై సూచనలు, సలహాలు అందించారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్, సేవలు అందించడంతో పాటు సమస్యలు సత్వర పరిష్కారం చేయాలన్నారు. డిపార్ట్మెంట్లో అన్ని విభాగాలైన ఆపరేషన్స్, మెయింటెనెన్స్, ట్రాన్స్ఫార్మర్ల నిర్వహణ, మీటర్లు, విజిలెన్స్, రెవిన్యూ విభాగాలపై సమీ క్షనిర్వహించారు. ఈసం దర్భంగా స్థానిక డివిజన్, సబ్ డివిజన్ కార్యాల యాలను తనిఖీ చేశారు. ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ డి.కష్ణనాయక్, ఈఈ ఆర్.రవికిషోర్ ర్, చల్ల పల్లి, అవనిగడ్డ, రెవిన్యూ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చలో అసెంబ్లీ భగ్నం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించకుండా ఇసుక అమ్ముకుంటూ సామాన్యుల నటి విరుస్తున్నారని దోపిడీ సాగిస్తున్న వైసీపీ కాంట్రాక్టర్ల చర్యలను నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ఆ కార్యక్ర మాన్ని పోలీసులు నాయకులను హౌస్ అరెస్టు చేసి భగ్నం చేశారు. అవనిగడ్డలోని ఆ పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ అనారోగ్యంతో గత నెల రోజులకు పైగా వైద్యం చేయించుకుంటూ మంచంపై ఉన్నప్పటికీ ఆయనకు నోటీసు ఇచ్చి హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు శేషుబాబుని సైతం కార్యక్రమానికి వెళ్లనివ్వ కుండా నోటీసు ఇచ్చి హౌస్ అరెస్టు చేశారు. ఈ విధంగా పలువురు కార్యకర్తలను అవసరమ్లేని చేయడం పట్ల పోలీసు చర్యలను తీవ్రంగా ఖండించారు.

ఎస్పి బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి

ప్రజాశక్తి-గుడివాడ : ఎస్పి బాలసుబ్రహ్మణం 3వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఘంటసాల వెంకటేశ్వరరావు చౌక్ వద్దగల ఆయన విగ్రహానికి భాగవతుల శ్రీనివాస చక్రవర్తి పూలమాల వేసి నివాళు ల్ అర్పించారు. భాగవతుల ఉమమహేశ్వరి, శ్రీపాద మారుతి ప్రసాద్, సువర్చల తదితరులు పాల్గొన్నారు.

నూతన పరిశోధనలపై దృష్టిసారించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : వైద్య విద్యార్థులు చదువుతోపాటు ఆధునిక వైద్య విధానాల రూపకల్పన కొరకు నూతన పరిశోధనలపై దృష్టి పెట్టాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు సూచించారు. సోమవారం మచిలీపట్నంలో నూతనంగా ప్రారంభించబడిన ప్రభుత్వ వైద్య కళాశాలను సురేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థుల తో కాసేపు ముచ్చటించిన సురేష్ బాబు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడంతోపాటు నూతన వైద్య విధానాలు సృష్టించేలా సజనాత్మక నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల విజయకుమారి ని సురేష్ బాబు కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆశాలత, అసోసియేషన్ నేత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలి : సిపిఎం

పెనమలూరు : తాడిగడప శ్రీనివాసనగర్ చిన్న వంతెన ఎలిమెంటరీ స్కూల్ వద్ద వర్షం వస్తే నీరు నిలిచిపోయి చెరువును తలపిస్తోందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు కోరారు. ఈ సందర్భంగా స్కూల్ను సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. అనంతరం త్రిమూర్తులు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఈ స్కూలు ఎదురు ఉన్న స్థలంలో రబ్బీసు తొలగించాలని, నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు. సిహెచ్ రాంబాబు, మద్దినేని సాంబశివరావు, జి నర్సయ్య, వుసులూరి పాతాళ లక్ష్మి, ఐద్వా మహిళా సంఘం పెనమలూరు మండల కార్యదర్శి సిహెచ్ భవాని, తాడిగడప మహిళా సంఘం నాయకురాలు విసం రవణమ్మ, మహిళా సంఘం నాయకురాలు సిహెచ్ లక్ష్మి పాల్గొన్నారు.

మూలపాడు ఉన్నత పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరీక్షల విభాగం, ఎస్ఎస్‌సి బోర్డ్ సంచాలకులు దేవానంద్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం మూలపాడు ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థులను నూరు శాతం పాఠశాలల్లో ఉండే విధంగా, రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, ఐఎఎస్ ఆలోచనలకు అనుగుణంగా, పాఠశాలల్లో గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో పెంచటానికి ఈ ఆకస్మిక సందర్శన చేశారు. జెడ్ పి హెచ్ మూలపాడు హెచ్ఎం, డేవిడ్ రాక్ ఫెల్లర్ ద్వారా, గడిచిన రెండు సంవత్సరాలలో ఈ పాఠశాలలో, 10వ తరగతి తప్పిన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిలో ఎంతమంది విద్యార్థులు తప్పిన సబ్జెక్టులు మళ్లీ పరీక్ష రాయడానికి పరీక్ష ఫీజులు ఎంత మంది కట్టారు, ఎంత మంది ఫీజులు కట్టలేదు, కట్టకపోతే ఎందుకు కట్టలేదు తదితర వివరాలు హెచ్ ఎం ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పరీక్ష ఫీజు కట్టని మూలపాడు, కేతనకొండ గ్రామాలకు చెందిన నలుగురు ఈ పాఠశాల విద్యార్థినుల ఇళ్లకు వెళ్లి, దేవానంద రెడ్డి వారి తల్లిదండ్రులతో మాట్లాడి, ఫీజు కట్టకపోవడానికి కారణం తెలుసుకొని, వారికి పరీక్ష ఫీజు కట్టేలా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మూలపాడు ఉన్నత పాఠశాల హెచ్చెం డేవిడ్ రాక్ ఫెల్లర్, గణిత ఉపాధ్యాయులు మోహనరావు, వెంకటేశ్వర రావు, ఎసెస్సీ బోర్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా విద్యార్థిని లోహిత ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ - 2023లో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలలో ఎన్‌టిఆర్ జిల్లా విద్యార్థిని ఎన్.లోహిత అత్యంత ప్రతిభ చూపి ప్రతిభ కనపరచినట్లు జిల్లా సైన్స్ ఆఫీసర్ మైనం హుస్సేన్ తెలిపారు. నిడమానూరులోని మురళి రిసార్ట్స్ నందు రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలను సోమవారం నిర్వహించారన్నారు. ఇందులో మన జిల్లా నుండి సిజిటన్స్ హైస్కూల్ విద్యార్థిని ఎన్.లోహిత పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరచిన ఐదుగురు విద్యార్థులలో ఒకరిగా నిలిచిందని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక, ఎస్‌సిఇఆర్‌టి ప్రొఫెసర్ భాగ్యశ్రీ, పలువురు లోహితను అభినందించారని తెలిపారు.

ఉత్సాహంగా చవితి వేడుకలు

కేశినేనిచిన్ని కాట్రగడ్డ శ్రీను, కొంపెల్లి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలోని 49వ డివిజన్‌లో గత 27 సంవత్సరాలుగా శ్రీ వరసిద్ధి బాయ్స్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం వినాయక చవితి ఉత్సవాల ఆర్గనైజర్ యర్రంశెట్టి నాని మరియు వారి మిత్ర బందం, 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌లు ముఖ్య అతిధులుగా హాజరైన టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివ నాథ్ (చిన్ని), టీడీపీ యూత్ ఐకాన్ కాట్రగడ్డ శ్రీనుకు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. వారికి స్వామి వారి గజ మాల సమర్పించి, పూజాదికాలు నిర్వహించారు. అనంతరం కేశినేని శివనాథ్ (చిన్ని) వినాయకుని నిమజ్జన ఊరేగింపు కార్య క్రమాన్ని ప్రారంభించారు.

ఒబిసి మహిళా రిజర్వేషన్ల అమలుకు వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని దీన్ దయాల్ నగర్‌లోని దీన దయ్యాల ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని విచ్చేసిన కేంద్ర ఉప ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవర్‌ని బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కలిశారు. అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్వీరావ్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు యాదవ్, బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి శేఖర్ బాబు మంత్రిని కలిసి "మహిళా రిజర్వేషన్ నందు ఓబిసి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు.

పశ్చిమ నగర సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం ప్రజాభేరిలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ

సిపిఎం ప్రజాభేరి పాదయాత్రలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదరి డి.వి.కృష్ణ, కార్పొరేటర్ బోయి సత్యబాబు, గాదె ఆదిలక్ష్మి తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తెలిపారు. విజయవాడ పశ్చిమ నగర ప్రజా సమస్యలపై సిపిఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం చేపట్టిన ప్రజాభేరి సోమవారం 50వ డివిజన్ ఖాదర్ సెంటర్‌లో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు వీధుల్లో ప్రజాగర్జన యాత్ర నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.వి.కృష్ణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తైనా పశ్చిమ నగర ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు ఒక్క రూపాయికే పేదలకు ఇళ్ల ఇస్తామని చెప్పిన మాట నిలుపుకోలేదన్నారు. పేదలకు ఉచితంగా ఇళ్ల ఇవ్వాలని, ఇళ్ళ పట్టాలు రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 29 వరకు పాదయాత్రలు, ఇంటింటి ప్రచారం, 30వ తేదీ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, నాయకులు ఇ.వి. నారాయణ, కె. సూరిబాబు, ఎస్. సుబ్బారెడ్డి, చౌదరి, రాజు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ, వినోదాత్మక చిత్రం మామ మశ్చీంద్ర

మాట్లాడుతున్న చిత్ర బృందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో సూపర్ స్టార్ కృష్ణ మేనల్లుడు సుధీర్ బాబు సందడి చేశారు. అక్టోబర్ ఆరవ తేదీన విడుదల కానున్న మామా మశ్చింద్ర చిత్రం ప్రమోషన్ లో భాగంగా బందర్ రోడ్‌లోని ఒక హోటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ అమతం సీరియల్ ఫేమ్ హర్షవర్ధన్ నటుడిగానే కాకుండా దర్శకుడిగా మారి మామా మశ్చింద్ర అనే ఒక పూర్తిస్థాయి లవ్ కం ఎంటర్టైన్మెంట్ చిత్రాన్ని రూపొందించారని చెప్పారు. తాను ఈ చిత్రంలో మూడు విభిన్న క్యారెక్టర్లలో కనిపిస్తానని, దుర్గా క్యారెక్టర్ ఈ చిత్రానికి హైలెట్గా ఉంటుందని తెలియజేశారు. హర్షవర్ధన్ చెప్పిన కథ నచ్చిన వెంటనే ఈ చిత్రంలో నటించడానికి అంగీకరించినట్లు చెప్పారు. సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన టీజర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిందని, త్వరలో ట్రైలర్ను రిలీజ్ చేస్తామని వివరించారు. సినిమాకు సంబంధించిన పాటలన్నీ విజయవాడలోనే రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం దర్శకుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ అమతం సీరియల్తో తాను ప్రేక్షకులకు ఎంతగానో దగ్గర అయ్యానని, అలాగే నటుడుగా కూడా ప్రేక్షకులు నన్ను ఎంతగానో ఆదరించాలని చెప్పారు. తాను మొదట సింగర్ అవ్వాలని ఇండస్ట్రీకి వచ్చానని ఆ తర్వాత నటుడుగా రచయితగా మారానని తెలియజేశారు. దర్శకుడిగా మారిన తరువాత మొదటిగా మామా మశ్చింద్ర చిత్రాన్ని తీశానని ఈ చిత్రం ప్రేక్షకులకు విపరీతంగా నచ్చుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సన్నివేశాన్ని చాలా చక్కగా తీశామని కుటుంబమంతా కలిపి సరదాగా వచ్చి చిత్రాన్ని చూసి హాయిగా నవ్వుకోవచ్చని ఆయన వివరించారు. అక్టోబర్ 6న సినిమా విడుదల చేస్తున్నామని ప్రేక్షకులు ఈ చిత్రాన్ని చూసి తనను ప్రోత్సహించాలని కోరారు. తదనంతరం చిత్ర నిర్మాత సష్టి మాట్లాడుతూ తాను ఎంబీఏ పూర్తి చేసిన తరువాత మొట్టమొదటిగా నిర్మాతగా మారి మామా మశ్చింద్ర అనే చిత్రాన్ని తీశానని చెప్పారు. ఈ చిత్రం ద్వారా ఇండస్ట్రీ గురించి పూర్తిగా తెలుసుకున్నానని, మంచి చిత్రాలు తీసి ప్రేక్షకులకు మరింత చేరువ అవ్వాలనేదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. తనకు హీరోయిన్గా అవకాశం వస్తే కచ్చితంగా నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

సాఫ్ట్‌టెన్నిస్ జట్టు పయనం

సాఫ్ట్ టెన్నిస్ జట్టు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయస్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్ పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీ నుండి ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో జరుగుతున్న రాష్ట్ర సీనియర్ ఫెడరేషన్ కప్ మహిళ జట్టు శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అజీజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాఫ్ట్ టెన్నిస్ దినదినాభివద్ధి చెందుతుందని, జాతీయస్థాయిలో రాణించి ఫెడరేషన్ కప్ కు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న జె.కె.ఖోడదరా 4వ ఫెడరేషన్ కప్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్రప్రదేశ్ సీనియర్ మహిళ జట్టు పయనమైందన్నారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్ జట్టు సభ్యులకు క్రీడా దుస్తులను అందజేశారు. జట్టు సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, చైర్మన్ దారం నవీన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబ్దుల్ కరీమ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ అహ్మద్, కష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్.భావన, పి.లావణ్య, సిహెచ్.గీతప్రీతి (కష్ణాజిల్లా), ఆర్.హాసిని (గుంటూరు), జె.అబిగైల్, ఎమ్.మోక్ష (కడప), బి.మానస (అనంతపురం)లు ఎంపికయ్యారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో మూడో వార్డులో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరామ్ పర్యటించారు. వార్డులో ప్రతి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో అపరిశుభ్రంగా వున్న ఖాళీ స్థలాలను గుర్తించి యజమానులకు నోటిసులు జారీ చేయాలనీ, శిథిలావస్థకు చేరిన ఇళ్ళను గుర్తించి ఆ ఇళ్ళ యజమానులకు నోటిసులు ఇచ్చి వాటిని నిర్మూలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య పనుల నిర్వహణపై అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. నూటికి నూరు శాతం చెత్త సేకరణ నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. దోమల నివారణకు మురుగు నీరు నిల్వ వున్నా ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్, స్ప్రే చేయించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ ఖాలిక్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీలకు రక్త సరఫరా ఆగిన యువకుడికి అత్యాధునిక చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : కిడ్నీలకు రక్త సరఫరా ఆగిపోయి తీవ్రమైన కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న 18 సంవత్సరాల యువకుడికి నగరానికి చెందిన సెంటినీ హాస్పటల్ చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ కాగిత కృష్ణ చంద్ శస్త్ర చికిత్స చేసి కిడ్నీలకు రక్త సరఫరా జరిగే విధంగా చేశారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ 18 సంవత్సరాల యువకుడు తీవ్ర కిడ్నీ సమస్యతో బిపి 220-110, అలాగే సీరం క్రియాటిన్ 5.7 ఎంజి ఉండి 99 శాతం మూసుకుపోయిన ధమనులకు అధునాతన పద్దతిలో స్టెంట్‌లు అమర్చి యువకుడిని అద్భుతమైన చికిత్స అందించినట్లు తెలిపారు. సాధారణంగా డయాలసిస్ ద్వారా చికిత్సను అందిస్తారని అయితే తాను స్టెంట్‌లు అమర్చి డయాలసిస్ నుండి, తప్పించి పెను ప్రమాదం నుండి కాపాడినట్లు తెలిపారు.

జాతీయ రెజ్లింగ్ పోటీలకు ఎల్ హెచ్ ఆర్ విద్యార్థి

ప్రజాశక్తి మైలవరం : స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కె.కనకదుర్గ సోమవారం తెలిపారు. ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు నున్న వికాస్ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు జరిగాయి అన్నారు. ఎం జయ రత్న అండర్ 14 విభాగంలో 63 కేజీల కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించిజాతీయ పోటీలకు ఎంపికయ్యారు అన్నారు. బాలికల విభాగంలో 41 కేజీల కేటగిరిలో బి మౌనిక సిల్వర్ మెడల్ సాధించిందన్నారు. జయరాత్న ఆంధ్రప్రదేశ్ తరపున విదేశాల్లో జరిగే జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాడు అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు వెంకయ్యను పథకాలు సాధించిన వీరిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

నేడు చలో కలెక్టరేట్

ప్రజాశక్తి- నందిగామ : విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కంచికచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల కార్యదర్శి జాహిదా, అధ్యక్షుడు మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

కొండ ప్రాంతంలో పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం కేశఖండన శాల ప్రధాన రహదారిపై కొండ చరియలు పడిన ప్రాంతాన్ని, తొలగిస్తున్న ప్రదేశాన్ని సోమవారం టెక్నికల్ కమిటీ నిపుణులు ఆర్.కొండలరావు ఆధ్వర్యంలో పరిశీలించారు. టెక్నికల్ కమిటీ వారు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లతో కలిసి ఇటీవల కొండ చరియలు పడిన ప్రదేశాలను మరియు జరుగుచున్న పనులను పరిశీలించారు. అనంతరం రక్షణ చర్యలు తీసుకునేందుకు ఫైనల్ డిజైన్‌లు తయారు చేసి నాలుగు రోజుల్లో పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీ, విజయవాడ సివిల్ డిపార్ట్మెంట్ డీన్ ప్రొఫెసర్లు పాండు రంగారావు, రమేష్ కుమార్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.